క్లుప్తంగా

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ జయచంద్ర

కోవెలకుంట్ల: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని కోవెలకుంట్ల సీఐ జయచంద్ర హెచ్చరించారు. ఆదివారం రాత్రి కోవెలకుంట్ల మండలం అమడాలలో ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రశాంత ఎన్నికకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అల్లర్లు, గొడవలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ వరప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

7 నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

కొలిమిగుండ్ల: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పెట్నికోట- నాయినపల్లె గ్రామాల మధ్య వెలసిన గుండుమల్లేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఈనెల 7నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ, బాల్ బాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి తెలిపారు. రూ.300 ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసు కోవాలన్నారు. కబడ్డీ విజేత జట్లకు వరుసగా రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలు, రూ8వేలు అందిస్తామన్నారు. అలాగే బాల్ బాడ్మింటన్ విజేతలకు వరుసగా రూ.15వేలు, రూ.10వేలు, రూ.8వేలు,రూ.6వేలు చొప్పున బహుమతులు అందించనున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులకు వసతి సౌకర్యంతో పాటు భోజనం ఏర్పాటు చేశామన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

డోన్ : స్థానిక రాధాక్రిష్ణ బేకరి యజమాని చిదంబరం ఆర్థిక సాయంతో ఆదివారం ప్రభుత్వాసుపత్రిలో రోగులు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ జరిగింది. ప్రార్థన సమయం నిర్వాహకులు జాన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో రొట్టె, గుడ్డు, పప్పు పంపిణీ చేశారు.

ముగ్గురిపై బెదిరింపుల కేసు

డోన్ టౌన్ : పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్‌లోకి అక్రమంగా ప్రవేశించి బెదిరిస్తూ ఫొటోలు తీసినందుకు ఒక పాత్రికేయునితో పాటు మరో ఇద్దరు ప్రజా సంఘాల నాయకులపై పట్టణ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. డాక్టరు ఓగర్భిణికి శస్త్ర చికిత్స చేస్తుండగా విలేకరి లోపలికి ప్రవేశించి ఫొటోలు తీసినట్లు ఫిర్యాదు చేయగా అతనిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. అదే ఆసుపత్రిలో రోగిని పరీక్షిస్తున్న సమయంలో డాక్టరుతో మాట్లాడాలని ఒక ప్రజా సంఘానికి చెందిన నాయకుడు మరో మహిళా నాయకురాలితో కలిసి వెళ్లగా పీఆర్‌ఓ కొద్దిసేపు ఉండాలని సూచించినా వినకుండ లోపలికి దౌర్జన్యంగా ప్రవేశించడంతో డాక్టర్ ఫిర్యాదు మేరకు వారిపై కూడా కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని నందిపాడు సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. అవుకు మండలం జూనూతల గ్రామానికి చెందిన సుబ్బరాయుడు నందిపాడులో బంధువులకు చెందిన కర్మకాండ కార్యక్రమంలో పాల్గొని బైక్‌లో స్వగ్రామానికి బయలు దేరాడు. మార్గమధ్యలో ఆగిఉన్న లారీని ఢీకొనడంతో తలకు తీవ్రగాయమైంది. 108 వాహన సిబ్బంది పైలెట్ చిన్నయ్య, ఈఎంటీ భాస్కర్ క్షతగాత్రుడిని తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అల్లర్లకు దూరంగా ఉండాలి

బనగానపల్లె రూరల్ : త్వరలో సార్వత్రిక ఎన్నికలు రానున్నాయని గ్రామాల్లో ప్రజలు అల్లర్లకు దూరంగా ఉండాలని ఎస్‌ఐ తిరుపాల్ పేర్కొన్నారు. ఆది వారం రాత్రి మండలంలోని నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని టంగుటూరులో ఎస్‌ఐ తిరుపాల్ పర్యటించి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

ముగిసిన వెంకటరెడ్డి తిరునాల

ప్యాపిలి : పట్టణంలోని స్థానిక వెంకటరెడ్డి కాలనీలో వెలసిన అవధూత వెంకటరెడ్డి తిరునాల వేడుకలు ఆదివారం ముగిశాయి. వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రభను లాగే (రథం)కార్యక్రమంలో భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దుకాణాలు,జాయింట్‌వీల్ దగ్గర పిల్లలు, యువకుల కోలాహలం నెలకొంది.

నేడు యాగంటి శివరాత్రి మహోత్సవాలపై సమీక్ష

బనగానపల్లె : మండలంలోని యాగంటి క్షేత్రంలోని శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించి శివరాత్రి బ్రహోత్సవాల పై ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధ్యక్షతన సోమ వారం సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ తొట బుచ్చిరెడ్డి తెలిపారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని పొదుపు భవనంలో ఉదయం 9 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, అన్నిశాఖల అధికారులు హాజరు కావాలని వారు కోరారు.

మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాం

- డోన్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేశాం
- ప్రతిపల్లెలోనూ మౌలిక వసతులు కల్పించాం
- ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



కనుమకింది కొట్టాల రామక్రిష్ణాపురం గ్రామ రహదారి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి బుగ్గన, ఎంపీ పోచా, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

బేతంచెర్ల: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు డోన్‌ను నియోజవకర్గంగా తీర్చిదిద్దామని, అన్నిరంగాల్లోనూ అభివృద్ధి చేశామని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రాలతోపాటు ప్రతిపల్లెలోనూ ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించామని గుర్తు చేశారు. ఆదివారం మండల కేంద్రం బేతంచెర్ల నుంచి కొలుములపల్లె, ముద్దవరం, ఎం, పేండేకల్లు గ్రామాల మీదుగా వెల్దుర్తి మండలం రామళ్ల కోట వరకు రూ. 42 కోట్లతో పూర్తయిన డబుల్ రోడ్డు శిలాఫలకాలను ఆయా గ్రామాల్లో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, జెడ్పీటీసీ శివలక్ష్మి, సర్పంచ్‌లు చిన్న మద్దమ్మ, చిన్న తిమ్మయ్య, ముచ్చు రామక్క, ఎంపీటీసీ మధు, మహేశ్వరీ, ఆర్‌అండ్‌బీ ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా రూ. 2.35 కోట్లతో పూర్తయిన వీరాయపల్లె బీటీ రోడ్డు, రూ.75 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డు, కనుమ కింది కొట్టాల గ్రామంలో బిల్ల స్వర్గం గుహల వరకు, కనుమకింది కొట్టాల గ్రామం నుంచి బనగానపల్లె మండలం రామ క్రిష్ణాపురం వరకు సుమారు రూ. 11 కోట్లతో పూర్తైన బీటీ రహదారులను వారు ప్రారంభించారు. గూటుపల్లె గ్రామం నుంచి వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ పాలుట్ల రంగ నాథస్వామి ఆలయ వరకు రూ.6.50 కోట్లతో చేపట్టనున్న రహదారి నిర్మాణానికి వారు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పాలుట్ల రంగ స్వామి ఆలయానికి రహదారి మంజూరు చేయడమే కాకుండా ఆలయాభివృద్ధికి రూ.1.10 కోట్లు మంజూరు చేయించిన మంత్రి బుగ్గనకు ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ అధ్యక్షులు కందగడ్డల మోహన్‌రావు, జానర్దన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరాయపల్లె గ్రామానికి చెందిన 17 ఏళ్ల మానసిక వికలాంగురాలు అనిత పరిస్థితిని నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా అనిత తల్లికి శ్రీదేవికి ఇంటి పట్టా మంజూరు చేయాలని బుగ్గన ఆదేశించారు. ఆయా సందర్భాల్లో మంత్రి మాట్లాడుతూ పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వాదించాలని ప్రజలను కోరారు. ఆయా గ్రామాల్లో మంత్రి బుగ్గన, ఎంపీ పోచా, జెడ్పీ చైర్మన్‌కు ప్రజలు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆర్డీఓ మహేశ్వరరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరక్టర్ మూర్తుజావలి, గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్‌రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ, సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ, వైస్ ఎంపీపీ రంగస్వామి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, చందురెడ్డి, క్రిష్ణారెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బుగ్గన కుమార్ రెడ్డి, ఎద్దులన్న, సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి ఈ వారం విద్యుత్ సరఫరా వేళలు

కోవెలకుంట్ల: మండలంలోని ఫీడర్ల పరిధిలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటి వేళల్లోనే తొమ్మిది గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ రామమోహన్ చెప్పారు. కోవెలకుంట్ల, కలుగొట్ల, గుళ్లదూర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని జోళదరాశి, భీమునిపాడు, అమడాల, గుంజలపాడు, రేవనూరు, కలుగొట్ల, కోవెలకుంట్ల, పొట్టిపాడు, హరివరం, కొత్తపల్లె, అల్లూరు ఫీడర్లకు సంబంధించి ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని ఆయన వివరించారు.

సంజామల: మండలంలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటిపూట ఏడు గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ దుర్గ శ్రీనివాస్ తెలిపారు. సంజామల, ఆకుమల్ల, నొస్సం, పేరుసోముల విద్యుత్ సబ్‌స్టేషన్‌ల పరిధిలోని ఫీడర్లకు సంబంధించి విద్యుత్ సరఫరా వేళలు వివరించారు. ముక్క మల్ల, వసంతాపురం, కమలపురి, ఆల్వకొండ, గిద్దలూరు, ఆర్.లింగందిన్నె, అక్కంపల్లె, రామిరెడ్డిపల్లె, ముదిగేడు, కానాల, రెడ్డిపల్లె ఫీడర్ల పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు.

ఆర్థిక మంత్రి బుగ్గనను సత్కరించిన ఆర్యవైశ్యులు



మంత్రి బుగ్గనను సన్మానిస్తున్న మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ సభ్యులు

బేతంచెర్ల: మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులు కందగడ్డల జనార్దన్, మారం విష్ణు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి బుగ్గన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటు అందించి అండగా నిలు స్తామన్నారు. కొలుములపల్లె రహదారిలోని బుగ్గన చౌడేశ్వరీ అమ్మవారిని మంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు హుసేన్ రెడ్డి, సుబ్బారెడ్డి, రఘురామిరెడ్డి మంత్రిని సత్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యులు సూర్య బళ్లాని, రమణ, శ్రీను, సురేంద్ర, డాక్టర్ యశ్వంత్ పాల్గొన్నారు.

మంత్రి బుగ్గనను కలిసిన వైఎస్సార్‌సీపీ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు

బేతంచెర్ల: పట్టణంలోని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి స్వగృహంలో ఏపీ వైఎస్సార్‌సీపీ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఓబులపతి, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ అస్రఫ్ అలీ మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి పుష్ప గుచ్ఛం అందజేసి అందజేసి సత్కరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పీఆర్‌సీ ఫిట్మెంట్ ప్రకటించాలని కోరారు.

ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం



శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణానికి ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని, ముస్లిం పెద్దలు

బనగానపల్లె రూరల్ : నియోజకవర్గంలోని ముస్లిం సోదరుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం పట్టణంలోని కొండ పేటలో రూ.20లక్షలతో ముస్లిం శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణానికి ముస్లిం సోదరులు,మత పెద్దలతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని బనగానపల్లె పట్టణంలో రూ.69లక్షలతో మాసుంబాషా దర్గా శ్మశానవాటికు ప్రహరీ ఏర్పాటు చేశామని, అలాగే తమ సొంత నిధులతో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఇబాదత్ ఖానా, మర్కస్ మసీద్, మదరసాకు స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. కొండపేట ముస్లింల శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణానికి మొదటి విడతలో రూ.20లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమలో ఈఓఆర్డీ శివరామయ్య, గ్రామ పంచాయతీ ఈఓ ఖలీల్, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, ముస్లిం షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ విభాగం కార్యదర్శి అత్తార్ జాహెద్, సజ్జాద్, ఎక్బల్, లియాకత్, ముర్తుజా, కూరగాయాల మహబూబ్‌బాషా, మాబుసా, సాధిక్, తహీర్, అబ్బాస్, అలిపుశేన్, ఖానిక్, జీటి వెంకట్రామిరెడ్డి, నీలి శ్రీనివాసులు, కిశోర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

అవుకు: అవుకు పట్టణ సమీపంలో మెట్టుపల్లె రహదారిలో ఉన్న ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశంకు దరఖాస్తుల ఆహ్వానం ప్రారంభమైందని పాఠశాల ప్రిన్సిపల్ హెమీమా తెలిపారు. ఏదైనా గుర్తింపు పొందిన పాఠశాలలో 5వ తరగతిలో ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులై, ఓసీ, బీసీ విద్యార్థులు 01-09-2012 నుండి 31-08-2014 మధ్య, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 01-09-2010 నుండి 31-08-2014 మధ్య జన్మించిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ఓసీ, బీసీ విద్యార్థులు రూ.150, ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు రూ.75 ఆన్‌లైన్‌లో రుసుము చెలించాల్సి ఉంటుందని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 21న అవుకు ఆదర్శ పాఠశాలలోనే ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

- ప్రభుత్వం చేసిన మేలును ఇంటింటా ప్రచారం చేయాలి
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కోవెలకుంట్ల: 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని, బూత్ కమిటీ కన్వీనర్లు, అధ్యక్షులది కీలక పాత్ర అని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మార్కెట్‌యార్డు రైతు విశ్రాంతి భవనంలో మండలంలోని 45 పోలింగ్ బూత్ కమిటీల కన్వీనర్లు, అధ్యక్షులతో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, భీమిరెడ్డి ప్రతాప్ రెడ్డి తదితర నాయకులతో రాబోయే ఎన్నికలకు సిద్ధం కావాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించాలంటే పోలింగ్ బూత్ కమిటీ కన్వీనర్లు, అధ్యక్షులు కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ నెల 12వ తేదీలోపు ఆయా గ్రామ సచివాలయాల పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వం ఆయా కుటుంబాలకు చేసిన వివరించాలని సూచించారు. వైఎస్సార్ చేయూత, ఆసరా, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, నేతన్ననేస్తం, రైతు భరోసా, జగనన్న తోడు, చేదోడు, ఇళ్లస్థలాలు, పక్కాగృహాలు తదితర 32 సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి చేకూరిన లబ్ధిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. అదేవిధంగా గతంలో టీడీపీ చేసిన మోసాలు, మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు చేస్తున్న అపద్ధపు హామీలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మధుసూదన్‌రెడ్డి, లోకేశ్వరరెడ్డి, బాలమద్దిలేటి, వైఎస్సార్‌సీపీ నాయకులు చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, ప్రసాదరెడ్డి, ఎల్‌ఐసీ రామసుబ్బారెడ్డి, అమడాల శంకరయ్య, భాస్కర్‌రెడ్డి, హరినాథరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, భీమునిపాడు అనిల్‌కుమార్‌రెడ్డి, గోదుల ఓబుళరెడ్డి, డీవీ శేషిరెడ్డి, ఏర్వ వెంకటశేషిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాంమోహన్‌రెడ్డి, ఈర్నపాటి సుబ్బరాయుడు, గుంజలపాడు రామసుబ్బారెడ్డి, శ్రీనివాస రెడ్డి, నాగర్జునరెడ్డి, కరుణాకర్, మోహన్‌రెడ్డి, వీరా రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయం

అవుకు: రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ భవనంలో ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డిలతో కలిసి మేము సిద్ధం మా పోలింగ్ బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కుల మత, పార్టీ, వర్గ తేడా లేకుండా ప్రతి ఒక్క ఇంటికి సంక్షేమ పథకాలు అందించారని, ఈ విషయాన్ని ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి వారికి వివరించాలని సచివాలయ, బూత్ కన్వీనర్లు, గృహసారథులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఐప్యాక్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగేంద్ర, సచివాలయ మండల కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం, భాస్కర్ రెడ్డి, నారాయణ రెడ్డి, పుల్లారెడ్డి, రామన్న, పురుషోత్తం నాయుడు, లక్ష్మానాయక్, నాగేశ్వర రెడ్డి, పార్థు, హరినాథ్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లెరూరల్ : వైఎస్సార్‌సీపీకి విజయానికి నాయకులు, కార్యకర్తలు, బూత్‌కన్వీనర్లు, గృహసారథులులు అంకిత భావంతో కృషి చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని పొదుపు భవనంలో వైఎస్సార్‌సీపీ బూత్ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు,ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో టీడీపీతో పాటు ఇతర పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని, ఐకమత్యంగా తిప్పికొట్టాలన్నారు. బనగానపల్లె పట్టణంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి తాను ఎమ్మెల్యే అయితే సొంత డబ్బుతో ప్రతి ఒక్కరికి రెండు సెంట్ల స్థలం ఇస్తామంటూ ప్రచారం చేసుకుంటూ పేదలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఆయన మాటలు ప్రజలు నమ్మరాదన్నారు. తాను పట్టణంలో 3400 మందికి ఇళ్ల పంపిణీ చర్యలు తీసుకుంటే ఓర్వలేని మాజీ ఎమ్మెల్యే బీసీ కోర్టు ద్వారా అడ్డుకున్నారన్నారు. ప్రస్తుతం ఎన్నికలు వస్తుండడంతో ప్రజలను మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే బీసీ..కనీసం భూమిని ఎక్కడ సేకరిస్తున్నరో ప్రజలకు తెలియజేయాలన్నారు. కేవలం ఓట్లు వేయించుకునేందుకు అబద్దాపు హామీలు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే కాటసాని ఆరోపించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడు అంబటి రవికుమార్‌రెడ్డి, షేక్ ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, మండల కో ఆప్షన్ సభ్యులు అనిల్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న గుండంశేషిరెడ్డి



పోలియో చుక్కలు వేస్తున్న కామేశ్వరరావు



పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ చల్లా



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న బోరెడ్డి



పోలియోచుక్కలు వేస్తున్న సప్తశైల రాజేష్



పోలియోచుక్కలను చలంరెడ్డి

బనగానపల్లె రూరల్ : ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దేంకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని భానుముక్కల సచివాలయంలో చిన్నారుకు ఎమ్మెల్యే పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 0-5 ఏళ్ల వయసు ఉన్న పిల్లలందకి తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శివ శంకరుడు ఎంఎల్‌హెచ్‌పీఏ నల్లగట్ల వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ జిల్లా యువ జన విభాగం ఉపాధ్యక్షుడు అంబటి రవికుమార్‌రెడ్డితదితరులు పాల్గొన్నారు.

■ మండలంలొని పలుకూరు గ్రామంలో చిన్నారులకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మండ్ల భూపాల్‌రెడ్డి, ఖాతా వెంకటసుబ్బారెడ్డి, పుల్లారెడ్డి, ఎంపీహెచ్‌ఓ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: అప్పుడే పుట్టిన పసికందు నుంచి ఐదు సంవత్సరాల్లోపు చిన్నారులు రెండు చుక్కలు వేయిస్తే వారి నిండు జీవితానికి వెలుగునిస్తాయని జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు అన్నారు. ఆదివారం బనగానపల్లె నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో చేపట్టిన పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైంది. రేవనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3,201 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 96.4 శాతం సాధించినట్లు డాక్టర్ విద్యాసాగర్ తెలిపారు. అలాగే మాయలూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో 3,457 మందికి పోలియోచుక్కలు వేసినట్లు డాక్టర్ రాబర్ట్ కెన్నేడి పేర్కొన్నారు. పల్స్‌పోలియో కేంద్రాలను జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు, ఐసీడీఎస్ సీడీపీఓ ఉమామహేశ్వరి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణ రెడ్డి, తదితరులు పరిశీలించారు.

సంజామల: రెండు చుక్కలు పోలియో రాకుండా నిండు జీవితానికి భరోసా నిస్తాయని డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం సంజామల, ఆకుమల్ల, పేరుసోముల, నొస్సం పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమంలో జోరుగా సాగుతుంది. వైద్య సిబ్బంది వేంకటేశ్వర్లు,నారాయణ దాసు, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన బూత్‌లో చిన్నారులకు మెడికల్ ఆఫీసర్ హరిచరణ్‌రెడ్డి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 3879 మందికి చిన్నారులకు పోలి యో చుక్కలు వేయడంతో 96 శాతం పూర్తయిందన్నారు.

అవుకు: చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దామని ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, ఉప్పలపాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్లు యమున, నవీన్, హెల్త్ సూపర్‌వైజ ర్ వేణుగోపాల రాజు, ఏఎన్‌ఎంలు వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

డోన్ : పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం వైద్య ఆరోగ్యశాఖతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు పిల్లలకు పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేశారు. రైల్వేస్టేషన్ రోడ్డులోని అర్బన్ హెల్త్ క్లినిక్‌లో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ డాక్టర్ జయరాం, ఏపీఎన్‌జీఓ సంఘం నాయకులు ప్రేంకుమార్, కౌన్సిలర్ మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల: మండల కేంద్రమైన బేతంచెర్ల పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయ్యింది. నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ చలం రెడ్డి,కౌన్సిలర్ ఇబ్రహీం పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు.

ప్యాపిలి : జలదుర్గం,ప్యాపిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆదివారం 97శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ప్యాపిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి తదితరులు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన యువకులు



ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కార్పెంటర్లు

బనగానపల్లె : పట్టణానికి చెందిన నగల వ్యాపారి గట్టు రమేష్‌కుమార్‌తో పాటు పలువురు యువకులు ఆదివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన కుమారుడు కాటసాని ఓబులరెడ్డి సమక్షంలో టీడీపీ వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో గట్టు రమేష్‌కుమార్‌తో పాటు భాస్కర్ రాజు, మన్యం హరి శివకృష్ణ, నాగరాజు రాహుల్, పక్కీరయ్య, రషీద్‌బాషా, ఉదయ్, సుస్మి, యూసుప్, నాదు, బాషాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువ కప్పి సాదారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహెద్‌హుస్సేన్, అత్తార్ అఖిల్‌హుస్సేన్, దుర్గా, ఇంతీయజ్, ఆస్తానం ఖమర్ అబ్బాస్ పక్కిరా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన కార్పెంటర్లు

టీడీపీలో చేరిన కొన్నిగంటల్లోనే బనగానపల్లె పట్టణానికి చెందిన కార్పెంటర్లు ఆదివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన తనయుడు కాటసాని ఓబులరెడ్డిల సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు అబ్దుల్‌ఫైజ్ తదితరులు పాల్గొన్నారు.

సంతాపం

బేతంచెర్ల: మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త కానాల నాయుడు ఆదివారం అనారోగ్యంతో మరణించారు. నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి గ్రామానికి వెళ్లి కానాల నాయుడు మృత దేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని భార్య సుబ్బమ్మకు రూ. 5 వేలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులుయకోబ్, యోబ్, బాబా, జేమ్స్, రంగస్వామి, కాసిం పీరా, హుసేన్, శివుడు పాల్గొన్నారు.